12వ పాఠం జూన్ 12-18

# నిబంధన విశ్వాసము

**సబ్బాతు మధ్యాహ్నము :** జూన్ 12

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : గలతి 6:14; రోమా 6:23; 1యోహాను 5:11,13; రోమా 4:1-7; లేవి 7:18; లేవి 17:1-4; రోమా 5:1.**

**కంఠతవచనం : "ధర్మశాస్త్రము చేత ఎవడును దేవుని యెదుట నీతిమంతుడని తీర్చబడడను సంగతి స్పష్టమే. ఏలయనగా - నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును" (గలతి 3:11).**

క్రీస్తు పూర్వం 7వ శతాబ్దంలో హోమర్ అనే కవి "ఒడెస్సీ" రోమా భాషలో యులిసిస్) అనే ఒక కావ్యాన్ని వ్రాసాడు. అది పురాణ కవిత్వానికి చెందిన సుదీర్ఘ ఇతివృత్తం. దానిలో "ఒడిసిస్" అనే గొప్ప యుద్ధవీరుడు, ట్రోజన్ యుద్ధములో ట్రాయ్ నగరాన్ని ముట్టడి వేసి ఓడించి దానిని దోచుకున్న తరువాత తన స్వదేశమైన 'ఇథాక' కు తిరిగి ప్రయాణమయ్యాడు. తిరుగు ప్రయాణం సుమారు 10 సం॥లు సుదీర్ఘ కాలము సముద్ర యానములో ఓడలు పగిలిపోవుట, సైన్యములో తిరుగుబాటులు, తుఫానులు, క్రూరమృగాలు వంటి ఎన్నో అవరోధాలు మరియు ఆపదలను ఎదుర్కొనుచు అలసిపోయిన ఆ యుద్ధ వీరుడును, తన దేశపు ప్రభువులు అతడు తన యింటికి మరియు కుటుంబము యొద్దకు తిరిగి వచ్చుటకు అనుమతించారు. అతడు చేసిన పొరపాట్లను గూర్చి విచారణ చేసినపుడు అతడు ఎదుర్కొనిన పరీక్షలలోను మరియు శోధనలతోను తాను చెల్లించవలసిన పరిహారమునకు ప్రాయశ్చిత్తము జరిగిపోయినట్లు వారు అంగీకరించారు.

ఒక విధముగా మనము కూడా ఒడిసిస్ వలెనె మన గృహము చేరుటకు ఒక సుదీర్ఘమైన ప్రయాణములో ఉన్నాము. అయితే ఒడిసిస్‌కు మనకు ఉన్న తేడా ఏమిటంటే అతనివలె మనము తిరిగి మన గృహమును చేరుటకు తగినంత బాధను ఎన్నటికి అనుభవించలేము. లేక మనంతట మనము పరిహారము చెల్లించి ఆ యోగ్యతను సంపాదించుకొనలేము. మనంతట మనము మన దోషములకు ప్రాయశ్చిత్తము చేసుకొనుటకు భూమికి మరియు పరలోకమునకు మధ్య ఉన్న దూరము చాలా ఎక్కువ. అది మానవులకు సాధ్యమయ్యే పని కాదు. మన గురియైన మన గృహమును చేరగలిగినచో, అది కేవలం దేవుని యొక్క కృప వలననే సంభవమవుతుంది తప్ప మరేవిధంగాను జరుగదు.

## ఈ వారం పాఠంలోని ముఖ్యాంశములు

రక్షణ అనునది ఒక వరమే లేక బహుమానమే ఎందుకవ్వాలి? దేవునితో సమానమైన ఒక్కరు మాత్రమే మన ఆత్మలకు పరిహారము ఎందుకు చెల్లించగలడు? విశ్వాసమునకు మంచి ప్రతినిధిగా ఏది అబ్రహామును తయారు చేసింది? మనకు నీతి ఆరోపించబడెను. దీనర్ధమేమి? సిలువలో కనుగొన్న నిరీక్షణను వాగ్దానములను మన సొంతమునకు ఏవిధంగా పొందగలము?

– జూన్ 19, సబ్బాతు దినమున ఈ వారము యొక్క పాఠమును అధ్యయనము చేయుటకు సిద్దపడుడి.

**ఆదివారం** **జూన్ 13**

## కల్వరి యొక్క ప్రతిఫలములు

పాతనిబంధన గ్రంథములో మోషే నిబంధన ప్రకారము సూచించబడిన రక్షణ మార్గమునకు క్రొత్త నిబంధన గ్రంథములోని క్రొత్త నిబంధన ప్రకారము సూచించబడిన రక్షణ మార్గమునకు తేడా ఏమి కనిపించుట లేదు. ఈ రెండింటి ప్రకారము రక్షణ కేవలము విన్నపమువలననే కలుగుతుంది. ఆ విధముగా కాకుండా క్రియల వలన రక్షణ కలుగుతుందనుకుంటే ఏదో ఒకటి లేక సృష్టికర్తే మనకు రుణ పడి ఉన్నట్లు భావించవలసి వస్తుంది. పాపము ఎంత అపాయకరమైనదో అర్ధము చేసుకోలేనటువంటి వారు మనలను రక్షించవలసిన బాధ్యత దేవుని పైనే ఉన్నదని నమ్ముతారు. అది ఆయన విధిగా చేయవలసిన పని అనుకుంటారు. ఇక్కడ మనము చేయవలసింది ఒకటున్నది. మనము ఆజ్ఞలను ఉల్లంఘించుట వలన దానికి మనము అపరాధ రుసుము చెల్లించవలసియున్నది. అయితే మనము ఆజ్ఞలను అతిక్రమించుట ద్వారా పాపము చేసిన వారమవుతున్నాము. కాని అపరాధ రుసుము చెల్లించలేని స్థితిలో ఉన్నందున యేసు మన కొరకు దానిని చెల్లించెను.

మానవుని స్థానములో పరలోకమునకు అధిపతియైన సృష్టికర్త యొక్క మరణములో దాగియున్న గొప్ప త్యాగమును స్త్రీ పురుషులుగనుక సంపూర్ణముగా గ్రహించిన యెడల రక్షణ ప్రణాళికలో ఉన్న దైవత్వము మరియు కల్వరి యొక్క ప్రతిఫలములు క్రైస్తవుని యొక్క హృదయములో సుకుమారమైన, పవిత్రమైన మరియు చురుకైన భావావేశములు మేల్కొంటాయి. దేవునికి మరియు గొఱ్ఱెపిల్లకు వారి పెదవులపై స్తుతియాగము చేయుట కనిపిస్తుంది. కల్వరి దృశ్యములను ఎవరి హృదయములోనైతే మరపురానివిగా జ్ఞాపకముండిపోతాయో వారిలో గర్వము మరియు అహంకారము నివాసముండవు. ఈ లోక సంపదనంతటిని కలిపి చెల్లించి

నా నశించిపోయే ఒక్క ఆత్మను కూడా విమోచించలేదు. పాపము చేత దోషులైన మానవుల కొరకు క్రీస్తు సిలువ మీద పడిన శ్రమలలోని వేదనను, క్రీస్తుకు కలిగిన ప్రేమను ఎవరు కొలువగలరు? ఈ ప్రేమ అనంతమైనది మరియు కొలువశక్యము కానిది.

"మరణముకంటె ఆయన ప్రేమ బలమైనదని క్రీస్తు చూపించాడు. అంధకార శక్తులతో ఒక ప్రక్క భయంకర పోరాటమును ఎదుర్కొనుచునే ఆయన మానవుని యొక్క రక్షణను సంపాదించగలుగుచున్నాడు. "నా దేవా నా దేవా నన్నేల చేయి విడిచితివి? అని దుఃఖముగా సిలువ యొక్క చేదు అనుభవమును గూర్చి తండ్రిని వేడుకున్నపుడు, తండ్రి తన ముఖమును చాటు చేసుకున్నపుడు వేదనతో ఆ బాధను భరించాడు. మానవుల విమోచన కొరకు క్రీస్తు సంపూర్ణముగా వెలను చెల్లించి సృష్టియంతటికి వినపడే విధంగా సమాప్తమాయెను" అని బిగ్గరగా పలికెను.

"నిరపరాధియైన క్రీస్తు లోక పాప భారమును మోయుచుండగా దానిని గూర్చి మన తలంపులు ఊహలు ఎన్నటికి పూర్తిగా గ్రహించలేవు. ఆశ్చర్యకరమైన ఆ ప్రేమ యొక్క పొడవు వెడల్పు, లోతును కొలువలేము" –ఎలెన్ జి వైట్, సంఘమునకు సాక్ష్యములు, సంపుటి 2, పుట 213.

**ఇక్కడ ఎలెన్ జి వైట్ వ్రాసిన విషయాల కొరకు ప్రార్థించండి. మీ మనస్సు ఈ భావాలను భద్రపర్చుకొని గలతీ 6:14 చదివి సిలువపై నున్న క్రీస్తును నేను ఎట్లు మహిమపర్చగలనని నిన్ను నీవు ప్రశ్నించుకో.**

**సోమవారం** **జూన్ 14**

## నిబంధన మరియు బలియర్పణ

**పితృపారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచి పెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని, అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును, నిష్కళంకమునగు గొఱ్ఱె పిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా" – 1పేతురు 1:18,19.**

**పేతురు చెప్పినట్లుగా మనము విమోచింపబడితిమనగా ఆయన అర్థమేమిటి?**

------------------------------------------

------------------------------------------

సిలువ మీద క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తార్థమైన మరణమును గురించి పేతురు మాట్లాడేటపుడు "బంధ విమోచన ధనము" అనే తన మనసులోని భావమును వ్యక్తపరిచాడు. ఇది నేరుగా పురాతన కాలములో ఎవరైనా ఒకరు వేరొకనికి బానిస అయినట్లయితే ఆ

బానిసను అతని బంధువులు ఎవరైనా కొంత డబ్బు చెల్లించి అతనికి ఆ బానిసత్వము నుండి విడుదల కలిగించే ఆచారము ఉన్నది. దానిని దృష్టిలో పెట్టుకొని పేతురు ఇక్కడ క్రీస్తు మనందరిని పాపపు బానిసత్వము నుండి మరియు దాని అంతిమ ఫలితమైన మరణము నుండి తన విలువైన రక్తమును 'మనకు బదులుగా మరియు స్వచ్ఛందముగ (బుద్ధిపూర్వకముగా) చిందించి సిలువ మీద మరణించెను అనే విషయాన్ని తెలియజేయుచున్నాడు. ఈ చర్య అన్ని నిబంధనలకు పునాదియై యున్నది. ఆ పునాది నిబంధనకు లేనపుడు ఆయనను నమ్మినవారందరిపై నిత్యజీవమనే వరమును అనుగ్రహిస్తానని చేసిన ఒప్పందము ప్రకారము ఆయన విమోచన ధనము చెల్లించకపోతే నిబంధన నిరర్థకము లేక శూన్యముగా పరిగణింపబడుతుంది. అయితే క్రీస్తు తన రక్తము ద్వారా విమోచన క్రయధనమును చెల్లించెనని పేతురు వివరించుచున్నాడు.

**ఈ వచనాలు పరిశీలించండి. రోమా 6:23 మరియు 1 యోహాను 5:11,13 అవి ఏ వర్తమానమును పంచుకుంటున్నాయి?**

మనము మొదట కలిగియున్న శాశ్వత జీవితమును పోగొట్టుకొనుట వలన ఏర్పడిన ఖాళీని యేసు ఒక్కడే మరమ్మత్తు చేసి పూడ్చగలడు. అందుచేత మనము నిత్యజీవమును గూర్చిన వాగ్దానమును కలిగియున్నాము. ఎందువలన? పాపము వలన కలిగిన నష్టమును చెల్లించవలసియుండగా సృష్టికర్త కలిగియున్న నీతి మరియు శాశ్వతమైన విలువ వలన ఆయన ఒక్కడు మాత్రమే మన రుణమును మాఫీ చేయగలడు. దేవుని యొక్క శాశ్వతమైన నీతి చట్టములను మీరుట వలన కలిగే పాపమునకు పరిమితి కాలమే జీవించగల మానవులు ఏవిధముగా జరిమానాను చెల్లించగలరు? కేవలం దేవునితో సమానమైన ఒకే ఒక్కడు మాత్రమే విమోచన క్రయధనమును చెల్లించగలడు. ఆయన చేసిన నిబంధన వాగ్దానములు నెరవేరునట్లు విమోచన క్రయధనమును చెల్లించి మనలను పాపమునుండి, మరణమునుండి విడుదల చేసెను.

**ఒక కళా వస్తు ప్రదర్శన శాలలో ఒక చిన్న బిడ్డ సిరాతో నింపిన బుడగను విసరుట ద్వారా, ప్రముఖ చిత్రకారుడైన 'రెమ్ బ్రాంట్" వేసిన చిత్ర పటము పూర్తిగా పాడైంది. అది కొన్ని కోట్లు విలువ చేసేదైయుంది. అంత డబ్బు చెల్లించే స్తోమత తల్లిదండ్రులకు లేదు. అయితే పాపము వలన కలిగిన నష్టమును దేవుడొక్కడే కొన్ని కోట్లు వెచ్చించి ఎలా ఋణమును తీర్చగలడు?**

మంగళవారం **జూన్ 15**

## అబ్రాహాము యొక్క విశ్వాసము -భాగము-1

**"అతడు యెహోవాను నమ్మెను. ఆయన అది అతనికి నీతిగా ఎంచెను" (ఆది 15:6)**

ఈ వాక్యము పరిశుద్ధ గ్రంథమంతటిలో ఒక గంభీరమైన వాక్యముగా నిలిచిపోతుంది. ఏదెను మొదలుకొని ఎల్లప్పుడు ఒకే విధముగా రక్షణ కలుగుచున్నదనే విషయాన్ని అనగా విశ్వాసమూలమున నీతిమంతులముగా తీర్చబడుచున్నామనే బైబిలు మతము యొక్క అతి ప్రధానమైన సత్యమును గూర్చి పౌలు రోమా పత్రికలో ఈ పై వాక్యము సహాయపడింది.

అబ్రాహామునకు ఒక కుమారుడు జన్మిస్తాడని దేవుని యొక్క వాగ్దానము నెరవేరడము అసాధ్యమని భౌతికమైన (శరీర సంబంధమైన) రుజువులున్నప్పటికి అతడు దేవుని యొక్క వాగ్దానమునందు ఉంచిన విశ్వాసము ఎంత గొప్పదో అని మనము అర్థము చేసికొనుటకు సందర్భ సహితముగా పై వాక్యము మనకు సహాయపడుతుంది. అది నిస్సహాయ స్థితిని గుర్తు చేయగలిగే విశ్వాసము. అది స్వయంగాను మరియు పూర్తిగాను లొంగిపోవడాన్ని ప్రోత్సహించే విశ్వాసము. అది దేవునికి పరిపూర్ణముగా లోబడుటనే అవసరాన్ని చూపే విశ్వాసము. అది విధేయతకు ఫలితమని చెప్పే విశ్వాసమైయుంది. ఇటువంటి విశ్వాసమును అబ్రాము కలిగియున్నందున అది అతనికి 'నీతి'గా ఎంచబడెను.

**అది అతనికి 'నీతి'గా లెక్కించబడెను లేక 'నీతి'గా అతనికి జమ చేయబడెను అని బైబిలు ఎందుకు చెపుతుంది? నీతిని గూర్చి దేవుని యొక్క అర్థము ప్రకారము అబ్రాము స్వయంగా నీతిమంతుడా? దేవుడు అతడిని నీతిమంతుడని ప్రకటించకముందే అతడు ఏమైయున్నప్పటికి అతనికి నీతి జమ చేయబడినదని అర్థము చేసుకొనుటకు అతడు చేసినదేమిటి?**

ఏది ఏమైనా అబ్రాము యొక్క జీవితము విశ్వాసము మరియు విధేయతతో కూడుకున్నదైనను, అది పరిపూర్ణమైన విశ్వాసము, విధేయత కలిగిన జీవితము కాదు. ఈ రెండు విషయాలలో కూడా అతడు కొన్ని సమయాలలో బలహీనతను చూపించాడు. (నీకు తెలిసిన వారిలో అట్టి వారున్నారని అనిపిస్తుందా?) ఇవన్నియు కూడా ఒక ముఖ్యమైన అంశమునకు నడిపిస్తున్నాయి. అదేమిటంటే మనలను రక్షించే నీతి, మనది కాదు గాని అది మనకు జమ చేయబడిన నీతి (వేదాంత భాషలో చెప్పాలంటే) అది మనకు ఆరోపించబడిన 'నీతి'యై యున్నది. అనగా మనలో దోషములున్నప్పటికి దేవుని దృష్టిలో నీతిమంతులముగా ప్రకటింపబడితిమనియు మనము నీతిమంతులము కాకపోయినను, పరలోకమందున్న దేవుడు నీతిమంతులుగా మనల్ని చూస్తున్నాడని దాని అర్థమైయుంది. ఈ విధముగానే దేవుడు అబ్రామును చూసాడు. అబ్రాహాము యొక్క విశ్వాసము వంటి విశ్వాసమును ఎవరు కలిగియుంటారో అట్టి వారందరిని ఆయన ఆవిధంగా చూస్తాడు (రోమా 4:16).

**రోమా 4:1-7 చదువుడి. ఏ సందర్భములో పౌలు ఆది 15:6వ వచనమును ఉపయోగించాడో చూడండి. ఆ వాక్యములను గూర్చి ప్రార్థించుడి. అవి నీకేమి చెప్పుచున్నవో మీ సొంత మాటలలో వ్రాసి పెట్టుకోండి.**

**బుధవారం** **జూన్ 16**

**అబ్రాహాము యొక్క విశ్వాసం : భాగము-2**

ఆది 15:6ను మరొకసారి చూసినట్లయితే అందులో "ఎంచెను" అనే మాటకు అనేక తర్జుమాలున్నవి. కౌంటెడ్ అనే మాటకు హీబ్రూ భాషలో "చస్‌హబ్" లేక లెక్కించెను లేక పరిగణించెను లేక 'జమకట్టెను' అనే భావాలున్నవి.

ఇదే మాట మోషే వ్రాసిన పుస్తకాలలో కూడా కనిపిస్తుంది. ఒక వ్యక్తికి లేక ఒక వస్తువుకు లేని స్వభావమును ఉన్నట్లుగా పరిగణించుట జరిగియున్నది. ఉదా: ఆది 31:15లో రాహేలును, లేయాయు వారి తండ్రి వారిని "అన్యులు"గా చూచుచున్నట్లు భావించారు.

**లేవీయులకు వచ్చే ప్రతిష్టార్పణలు అని ధాన్యము కాకపోయినను, కళ్ళపు పంటవలె పరిగణింపవలెను (సంఖ్యా 18:27,30).**

**బల్యర్పణ విషయంలో "పరిగణింపబడెను" అనే భావాన్ని ఏవిధంగా తెలియపర్చాలి? (లేవీ 7:18; 17:1-4 చూడుడి)**

---------------------------------------------

---------------------------------------------

"చస్‌హబ్" అనే హీబ్రూ పదమును "ఆరోపించబడెను" అని భావమునిచ్చే "ఇంప్యూటెడ్" అనే మాటను వాడుట జరిగింది. అర్పించబడినది ఏదియు మూడవ దినము వరకు ఉంచుకొని వాటిని తినకూడదు. దాని విలువ పోతుంది. అందుచేత అది "పరిగణింపబడదు" లేవి 7:18) ప్రకారము ఎంచబడదు (లేవి 17:1-4తో పోల్చిచూడుడి) దీని ప్రకారము ఒక పాపి ఎంత అనీతిమంతుడైనను అతనిని దేవుడు నీతిమంతుడుగా పరిగణించును అనే భావమును కలుగజేయుచున్నది.

**మనలో రోగాలున్నప్పటికి దేవుని దృష్టిలో నీతిమంతులుగా ఎంచబడుదుమనే సత్యము చాలా ఆశ్చర్యమైనదే. దీని అర్థమేమిటో స్వంత మాటలో వ్రాయి.**

---------------------------------------------

---------------------------------------------

మనము నెరవేర్చిన క్రియలను ఆధారము చేసుకొని నీతిమంతులముగా

ప్రకటింపబడుట అనేది గొప్ప సత్యము అయితే క్రీస్తు మన యెడల చేసిన కార్యములయందు విశ్వాసముంచుట వలన మాత్రమే "విశ్వాసము ద్వారా నీతిమంతులుగా పరిగణింపబడుదుము" అనే విషయము మన యెడల నెరవేరుతుంది. అయితే ఇందులో కూడా మన విశ్వాసము మన యెడల మనలను నీతిమంతులుగా చేయలేదు గాని మన విశ్వాసము ఒక సాధనము వలె లేక ఒక పరికరమువలె ఉపయోగపడుతూ దాని ద్వారా 'నీతి' అనే పదమును దేవుని యొద్ద నుండి మనము పొందుటకు సహాయపడుతుంది. ఈ సారాంశములోనే క్రైస్తవ్యములో ఉన్న మహిమ మర్మము మరియు సౌందర్యము ఇమిడియున్నది. మనము క్రైస్తవులముగా క్రీస్తు యొక్క అనుచరులుగా నమ్మేదానంతటికి ముఖ్యమైన మూలము ఆశ్చర్యకరమైన ఈ భావములో ఉంది. విశ్వాసము ద్వారా నీతిమంతులముగా దేవుని దృష్టిలో ఎంచబడుచున్నాము. ఈ ప్రాముఖ్యమైన సత్యములో నుండే మిగిలినవన్నింటికి అనగా విధేయత, పరిశుద్ధ పరచబడుట, పవిత్రత, ప్రవర్తన, అభివృద్ధి చెందుట ప్రేమ అంకురార్పణ జరుగును.

**నేను నీతిమంతుడనని భావించుట లేదు. అయినప్పటికి నేను క్రైస్తవుడుగా ఉండాలనుకునే వారి యెడల మీ స్పందన ఏమిటి?**

గురువారం జూన్ 17

## వాగ్దానముల మీద ఆధారపడుట

ఆరోపించబడిన నీతి మూలముగానే నీతిమంతులుగా తీర్చబడుదురు అనే వర్తమానమును ఎక్కువగా బోధిస్తూ, తన వాదనను చాలా గొప్పగా వినిపించిన కథోలిక్ సంఘానికి చెందిన ప్రముఖ కార్డినల్ బెలార్ మైన్ గూర్చి ఒక కథనం చెప్పబడినది. ఆయన మరణశయ్యపై పడియుండగా అతని మరణమునకు ముందుగా చేసే ఆదరణ ప్రార్ధనలలో భాగముగా మ్రానుపై పెట్టి మేకులు కొట్టబడిన క్రీస్తు యొక్క ప్రతిమను (క్రూసిఫిక్సు) మరియు పావనులుగా భావించబడిన భక్తుల చిత్రపటములను తీసుకొని వచ్చి ఆయన యొద్ద ఉంచినపుడు ఆయన "వీటన్నిటిని తీసి వేయండి. క్రీస్తు యొక్క యోగ్యతలు మీద నమ్మకముంచుట మేలని నేను భావించుచున్నాను" అని బెలార్‌మైన్ చెప్పాడు.

చాలామంది ప్రజలు వారి జీవిత చివరి దశలో ఒకసారి వెనుతిరిగి పరిశుద్ధుడైన దేవుని యొద్ద రక్షణను సంపాదించుకొనుటకు వారు చేసిన క్రియలు, పడినపాట్లు, ఎంత వ్యర్ధమైనవో, ఎంత నిరుపయోగమైనవో ఎంత నిష్ఫలమైనవో గ్రహించి క్రీస్తు యొక్క నీతి ఎంత అవసరమో తెలుసుకుంటారు.

అయితే శుభవార్త ఏమిటంటే దేవునియందు భద్రత కలిగియుండుటకు మన యొద్దకు

మరణము వచ్చు వరకు వేచి యుండనవసరములేదు. నిబంధన అంతయు కూడా దేవుని యొక్క కాపుదల పొందుటకు చేసిన వాగ్దానములు మరియు మన జీవితములు ఇప్పుడు మెరుగుపడుటకు చేయబడిన వాగ్దానములతో కూడుకొనియున్నవి. అందువలన మనము నిరుత్సాహముతో ఆందోళన చెందవలసిన పనిలేదు.

**దేవునితో నిబంధన బాంధవ్యమును బలపర్చుకొనుటకు ఈ క్రింది వాక్యములు ప్రశ్నల రూపములో ఇవ్వబడినవి. తగిన జవాబులు వ్రాయండి.**

**కీర్త 34:8 (దేవుని యొక్క మంచితనమును ఏవిధముగా రుచి చూడగలవు?**

**మత్త 11:30 (క్రీస్తు యొక్క కాడి సులభమగునట్లు ఆయన మనకేమి చేసెను?**

**రోమా 5:1 (నీతిమంతులుగా తీర్చబడుటకు సమాధానము కలిగి యుండుటకు సంబంధము ఏమిటి?)**

**ఫిలిప్పి 2:7,8 (క్రీస్తు యొక్క అనుభవము ద్వారా నీకు కలిగిన లబ్ధి ఏమిటి?**

**ప్రార్థనా పూర్వకముగా నీ జీవితమును పరీక్షించుకో. దేవునితో నా బాంధవ్యము బలపడునట్లు నేనేమి చేయుచున్నాను? ఏ విషయాలు నన్ను గాయపర్చుచున్నవి అని నిన్ను నీవు ప్రశ్నించుకో? నేను ఏ మార్పులు చేసుకొనవలసి యున్నాను?**

**శుక్రవారం** **జూన్ 18**

## అదనపు అధ్యయనము

"ఒక పాపి నీతిమంతుడుగా పరిగణింపబడాలంటే ఒకే ఒక మార్గమున్నది. అదే విశ్వాసము ద్వారా దేవుని యొద్దకు క్రీస్తు యొక్క యోగ్యతలను అతడు తీసుకొని రాగలడు. అప్పుడు దేవుడు క్రీస్తు యొక్క విధేయతను పాపికి ఆపాదిస్తాడు. మానవుని యొక్క అపజయము స్థానములో, క్రీస్తు యొక్క నీతి అంగీకరించబడుతుంది. మారుమనస్సు పొందే ఆత్మను దేవుడు అంగీకరించి, క్షమించి, అతడు లేక ఆమె నీతిమంతుడై యున్నట్లు దేవుడు తన కుమారుని ప్రేమించినట్లు పాపిని కూడా ప్రేమించును. ఆ విధమైన విశ్వాసము నీతిగా ఎంచబడుతుంది, మరియు క్షమించబడిన ఆత్మ కృప నుండి అధిక కృపకు, వెలుగు నుండి అతి గొప్ప వెలుగునకు ఎదుగును" – ఎలెన్ జి వైట్, ఎన్నిక చేయబడిన వర్తమానములు, పుస్తకములు 1, పుట 362.

మారుమనస్సుతోను, విశ్వాసముతోను క్రీస్తును మన రక్షకునిగా అంగీకరించినప్పుడు దేవుడు మన పాపములను క్షమించును. ఆజ్ఞాతి క్రమము వలన చెల్లించవలసిన శిక్షను

ఆయనే చెల్లిస్తాడు. అప్పుడు పాపి దేవుని ముందు న్యాయవంతుడుగా నిలువబడును. అతనిని పరలోకపు అనుగ్రహమునకు పాత్రునిగా చేయును వారు ఆత్మ ద్వారా తండ్రితోను కుమారునితోను సహవాసము చేయుదురు.

మరొక కార్యమును కూడా నెరవేర్చవలసియున్నది. ఇది అభివృద్ధి చెందే దిశగా పనిచేయునది. సత్యము ద్వారా ఆత్మ పవిత్రునిగా చేయును ఈ కార్యము కూడా విశ్వాసము ద్వారానే సాధ్యమవుతుంది. కేవలం విశ్వాసము ద్వారా అంగీకరించే క్రీస్తు యొక్క కృప ద్వారా పాపియొక్క స్వభావము మార్పు చెందుతుంది" –ఎలెన్ జి వైట్, ఎన్నిక చేయబడిన వర్తమానములు పుస్తకము 3, పుట 191.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. సజీవముగాను మరియు మృతమైన విశ్వాసమునకు మధ్య ఉన్న తేడా ఏమిటి? (యాకోబు 2:17,18) సజీవమైన విశ్వాసమును పౌలు ఏవిధముగా వివరించుచున్నాడు? (రోమా 16:26).
2. మనలో ఉన్న నీతిని బట్టి కాదు గాని మనకు ఆపాదించబడిన నీతిని బట్టియే రక్షింపబడుదుమనే వాదనకు నీవెట్లు స్పందిస్తావు? అదే నిజమైతే మనము ఏమి చేసినా ఒకటే కదా అనే తలంపునకు నీ జవాబేమిటి?
3. మనము చేసే మంచి క్రియల వలన నీతిమంతులముగా తీర్చబడము. మన మంచి క్రియలు మన రక్షణకు దోహదపడవు –ఎలెన్ జి వైట్ ఎన్నిక చేయబడిన వర్తమానములు పుస్తకము 3, పుట 199. ఎలెన్ జి వైట్ వ్రాసిన దీనిని బట్టి మంచి క్రియలు ఎందువలన క్రైస్తవ అనుభవమునకు చాలా అవసరము?

## పాఠము యొక్క సారాంశము

పాతనిబంధన మరియు క్రొత్త నిబంధన: ధర్మశాస్త్రమునకు రుణపడియున్న అప్పును యేసు తీర్చి వేయుట ద్వారా దేవుని దృష్టిలో మనము నీతిమంతులుగా నిలువబడగలము.

❖❖❖